క్లుప్తంగా

కొనసాగిన 'ప్రజాగోస.. బీజేపీ భరోసా యాత్ర'



యాత్రలో పాల్గొన్న మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్

సిరికొండ: మండలంలో బీజేపీ ఆధ్వర్యంలో ప్రజాగోస..బీజేపీ యాత్ర కొనసాగింది. ఈ యాత్ర గురువారం మండలంలోని ధర్మసాగర్, లెండిగూడ, రాజన్‌పేట్, సాత్‌మోరి, తుమ్మల్‌పాడ్, లచ్చింపూర్, రిమ్మ, తిమ్మపూర్ గ్రామాల్లో ఖానాపూర్ అసెంబ్లీ బీజేపీ నేత రాథోడ్ రమేశ్ పాల్గొన్నారు. ఇంటింటికి తిరుగుతూ, కేంద్ర పథకాలను వివరించారు. మండల అధ్యక్షుడు అమోల్, ఎంపీపీ పెందుర్ అమృత్‌రావు, కన్నాపూర్ సర్పంచ్ రఘురాం, సార్ మోడి అమృత్‌రావు, సర్పంచ్ భగవాన్లు, రాంపూర్ ఉప సర్పంచ్ ప్రహ్లాద్, నాయకులు సంటి భూమన్న, గంగాధర్, రాథోడ్ సాయ చరణ్ పాల్గొన్నారు.

పిప్పల్‌కోటి ఆలయంలో పూజలు



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కుటుంబసభ్యులు

తాంసి: భీంపూర్ మండలంలోని పిప్పల్‌కోటి వేంకటేశ్వరస్వామి ఆలయం వార్షికోత్సవం సందర్భంగా గురువారం బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు కుటుంబసభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు ఎమ్మెల్యే సతీమణి, కుమారుడు విశ్వజిత్ రాథోడ్‌ను ఆలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. సర్పంచ్ కళ్యాణి, భీంపూర్ సర్పంచ్ లింబాజీ, నాయకులు సూర్యప్రకాశ్, గణేశ్, గంగయ్య తదితరులు ఉన్నారు.

రికార్డుల పరిశీలన



పుష్పగుచ్ఛం ఇస్తున్న ఎంపీడీవో రమాకాంత్

తలమడుగు: ఎంపీడీవో కార్యాలయాన్ని ట్రెయినీ కలెక్టర్ గురువారం శ్రీజ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. ఎంపీడీవో రమాకాంత్, ఎంపీవో దిలీప్, ఏపీవో మెగమాల, ఈజీఎస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఊరట

ఎదులాపురం: ఆదాయపు పన్ను రిబేటును 7 లక్షలకు పెంచడం ఉద్యోగులు, ఉపాధ్యాయులకు కొంత ఊరట కలిగిస్తుందని బీజేపీ నాయకులు, ఆదిలాబాద్ రిటైర్డ్ ఉద్యోగుల, ఉపాధ్యాయుల జిల్లా అధ్యక్షుడు నల్ల రత్నాకర్‌రెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆదాయం 7 లక్షలు దాటిన వారికి మరిన్ని ఊరట కలిగించే అంశాలు తీసుకుంటే బాగుండేదని పేర్కొన్నారు. మూడు లక్షల ఆదాయం ఉన్న వారికి ఎటువంటి పన్ను కట్టాల్సిన అవసరం లేదని, దీన్ని 5 లక్షలకు పెంచితే, పాత పన్ను స్లాబ్‌ల విధానంలో ఉద్యోగులకు మేలు చేకూర్చే అంశాలు తీసుకోవాలన్నారు. ఏదేమైనా ఈ బడ్జెట్‌లో ప్రకటించిన ఆదాయపు పన్ను స్లాబ్ పాత విధానానికి, కొత్త విధానానికి ఉన్న నష్టాన్ని కొంత భర్తీచేసేలా ఉందని పేర్కొన్నారు.

ఏఐసీసీ సభ్యుడి పరామర్శ

గుడిహత్నూర్: మండలంలోని తోషం గ్రామానికి చెందిన మాజీ పీఏసీఎస్ డైరెక్టర్ ఆప్కం స్వామి అస్వస్థతకు గురయ్యాడు. విషయం తెలుసుకున్న ఏఐసీసీ సభ్యుడు డాక్టర్ నరేశ్ జాదవ్ బాధితుడి ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మల్యాల కరుణాకర్, నాయకులు ఆరిఫ్‌ఖాన్, హైమద్‌ఖాన్, కొట్నక రమేశ్, పెందూర్ చిత్రు ఉన్నారు.

రక్తదానం

ఎదులాపురం: బేల మండలం సాంగిడి గ్రామానికి చెందిన మేకల శేఖన్న మోకాలి చిప్ప చికిత్సలో భాగంగా జిల్లా కేంద్రంలోని రిమ్స్‌లో చేరాడు. ఆపరేషన్ కోసం ఆయనకు 'బి' పాజిటివ్ బ్లడ్ అవసరమైంది. విషయం తెలుసుకున్న యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ జనరల్ సెక్రటరీ సామ రూపేశ్‌రెడ్డి స్పందించి జైనథ్ మండలం పెండల్‌వాడకు చెందిన యువకుడు ఇందూర్ వినయ్ ద్వారా రక్తదానం చేయించారు.

నోట్‌బుక్‌లు అందజేత

బేల: మండలంలోని బాది గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం 120 మంది విద్యార్థులకు నోట్ బుక్‌లు, పెన్నులను ఉపాధ్యాయురాలు ఏ. అర్చన తరఫున అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు టి. నరసింహా స్వామి, ఎస్‌ఎంసీ చైర్మన్ వినోద్, ఉపసర్పంచ్ వినోద్, పోషకులు పాల్గొన్నారు.

'పది'కి ప్రణాళిక

- పాఠశాలల్లో ప్రత్యేక స్టడీ అవర్స్
- వందశాతం ఉత్తీర్ణతే లక్ష్యం
- చదువులో వెనుకబడిన విద్యార్థులపై శ్రద్ధ

మండలంలోని పాఠశాలలు

జెడ్పీ:	9
ప్రభుత్వ ఉన్నత:	01
ఆశ్రమ:	03
మోడల్:	01
ప్రైవేట్ ఉన్నత:	02
కస్తూర్బా:	01
సోషల్ వెల్ఫేర్ బాలికల:	01
మొత్తం పదో తరగతి విద్యార్థులు:	771



మోడల్ స్కూల్‌లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులు

బోథ్: ఏప్రిల్ 3 నుంచి 13 వరకు పదో తరగతి వార్షిక పరీక్షలు జరగనున్నాయి. సమయం దగ్గర పడుతుండటంతో విద్యార్థులు పరీక్షకు సన్నద్ధమవుతున్నారు. పది జీపీఏ లక్ష్యంగా ప్రత్యేక ప్రణాళికలతో ముందుకెళ్తున్నారు. వందశాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు స్టడీ అవర్స్ నిర్వహిస్తున్నారు. పాఠాల్లోని సందేహాలను నివృత్తి చేస్తున్నారు. చదువులో వెనుకబడిన వారిపై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నారు.

దాతలు ముందుకు రావాలి

పాఠశాలలో ఉదయం 8.30 నుంచి 9.30ల వరకు, 9.30 నుంచి సాయంత్రం 4.45, సాయంత్రం 5 నుంచి 6 గంటల వరకు స్టడీ అవర్స్ నిర్వహిస్తున్నారు. మధ్యాహ్నం మాత్రమే విద్యార్థులకు భోజనం చేస్తున్నారు. ఉదయం 8.30 గంటలకు పాఠశాలకు రావాలంటే విద్యార్థులు ఇంటి నుంచి 7.30కు బయల్దేరాల్సి వస్తోంది. దీంతో చాలా మంది అల్పాహారం తీసుకోకుండానే వస్తున్నారు. ఎవరైన దాతలు ముందుకొచ్చి అల్పాహారం అందించాలని పలువురు కోరుతున్నారు.

10 జీపీఏ సాధించడమే లక్ష్యం



పది జీపీఏ సాధించడమే లక్ష్యంగా పాఠశాల ఆరంభం నుంచి ప్రణాళికతో సిద్ధమవుతున్నా. ఉదయం, రాత్రి సుమారు ఐదు గంటల సమయాన్ని కేటాయిస్తూ చదువుతున్నా. 10 జీపీఏ సాధించి ట్రిపుల్ ఐటీలో సీటు సాధించడమే నా ధ్యేయం. – సాహితి, పదో తరగతి, మోడల్ స్కూల్

సన్నద్ధమవుతాను



పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయుల సలహాలు, సూచనలు పాటిస్తూ వార్షిక పరీక్షలకు సన్నద్ధమవుతున్నాను. ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకువస్తాను. ప్రతిరోజు ఉదయం 5 గంటలకు లేచి ప్రణాళిక ప్రకారం చదువుతున్నా.

– రిషిక, పదో తరగతి, మోడల్ స్కూల్

సందేహాలు నివృత్తి చేసుకుంటూ



సమయాన్ని వృథా చేయకుండా సద్వినియోగం చేసుకుంటున్నా. పాఠాల్లోని సందేహాలను స్టడీ అవర్స్‌లు నివృత్తి చేసుకుంటున్నా. పది జీపీఏ పాయింట్లు సాధిస్తా. ఉన్నత స్థాయిలో స్థిరపడాలన్నదే నా కోరిక.

– వైష్ణవి, పదో తరగతి, మోడల్ స్కూల్

వందశాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి



పదిలో విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేస్తున్నాం. అందుకు ప్రతిరోజు స్టడీ అవర్స్ నిర్వహిస్తున్నాం. ప్రణాళికబద్ధంగా చదివిస్తున్నాం. వెనుకబడిన విద్యార్థులపై శ్రద్ధ పెడుతున్నాం. విద్యార్థుల అల్పాహారం కోసం దాతలు ముందుకు రావాలి.

– ఉమేశ్‌రావు, ప్రిన్సిపాల్, మోడల్ స్కూల్, బోథ్

అటెన్షన్ ప్లీజ్ – పనిచేయని ఏటీఎం



బేల: మండలకేంద్రంలో ఉన్న ఒకే ఒక ఎస్బీఐ ఏటీఎం గత పదిరోజులుగా పనిచేయడం లేదు. ఈ ఏటీఎంలో నగదు విత్‌డ్రా చేసేటప్పుడు పలుమార్లు (స్టాక్ ఆఫ్)ఆగిపోతోంది. మరమ్మతు చేయించినా పనిచేయడం లేదు. దీంతో ఆ ఏటీఎం మూసి ఉంది. బ్యాంకు సెలవుల్లో నగదు కోసం ఇబ్బంది పడాల్సి వస్తోందని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు ఈ ఏటీఎం సేవలు వినియోగంలో వచ్చేలా చర్యలు తీసుకోవాలని మండలవాసులు కోరుతున్నారు.

– అధికారి: వంశీకృష్ణ, బ్యాంకు మేనేజర్, ఎస్‌బీఐ, సెల్: 99089 29224

విద్యారంగానికి నిధులు కేటాయించాలి



నినాదాలు చేస్తున్న నాయకులు

ఆదిలాబాద్‌టౌన్: శీతాకాల బడ్జెట్‌లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సాయికుమార్ అన్నారు. జిల్లాకేంద్రంలోని పలు వసతిగృహాల్లో గురువారం సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య వ్యవస్థ మేడిపండులాగ తయారైందని, స్కూల్ స్థాయి నుంచి యూనివర్సిటీ వరకు మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. గురుకులాల్లో నాణ్యమైన భోజనం అందించకపోవడంతో విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్న సంఘటనలు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. టీవైఎల్ నాయకులు వినోద్‌కుమార్, అశోక్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో ఉండాలి



రికార్డులు పరిశీలిస్తున్న జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి కిషన్

బజార్‌హత్నూర్: పశువైద్యాధికారులు, సిబ్బంది రైతులకు పశుపోషకులకు అందుబాటులో ఉండి జీవాలకు వైద్య సేవలు అందించాలని జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి బి.కిషన్ తెలిపారు. మండల కేంద్రంలోని పశువైద్యశాలను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. మండలంలో పశుసంపద గురించి ఆరాతీశారు. పశువైద్యాధికారి పర్వేజ్‌అహ్మద్, సిబ్బంది మారుతి, దుర్గాజీ, సుభాష్ పాల్గొన్నారు.

పీఏసీఎస్ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం ఉట్టిదేనా?

నేరడిగొండ: నేరడిగొండ పీఏసీఎస్ చైర్మన్ సాబ్లే కిశోర్‌పై అవిశ్వాస తీర్మానం చేయడం ఉట్టిదేనన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. జనవరి 7న 8 మంది డైరెక్టర్లతో ఆడే వసంత్‌రావ్ అవిశ్వాస తీర్మాన విషయమై ఆదిలాబాద్‌లో ఆ శాఖ సూపరింటెండెంట్ ఆత్మారాంకు ఫిర్యాదు చేశారు. పీఏసీఎస్‌లో మొత్తం 13 మంది డైరెక్టర్లు ఉండగా, 8 మందితో కలిసి అవిశ్వాస తీర్మానం పెట్టడంతో ఈ పరిణామం ఎటు దారితీస్తుందోనని మండల వాసులు ఆసక్తిగా గమనిస్తున్నారు. అయితే ఆడే వసంత్‌రావ్ ఇప్పుడు కాంగ్రెస్‌లో కొనసాగుతుండడంతో గతంలో జెడ్పీటీసీ జాదవ్ అనిల్‌కు అత్యంత సన్నిహితులు. అయితే ఇప్పుడు పార్టీలు వేరు కావడంతో కావాలనే అవిశ్వాస తీర్మానం తెరపైకి తెచ్చారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఇప్పుడున్న పీఏసీఎస్ చైర్మన్ సాబ్లే కిశోర్ సింగ్ యువకుడు కావడంతోపాటు గతంలో ఆయన తండ్రి సాబ్లే నానక్‌సింగ్ చైర్మన్‌గా కొనసాగారు. ఈయన ఇప్పుడు జెడ్పీటీసీ అనిల్ జాదవ్‌కు సన్నిహితుడిగా కొనసాగుతున్నారు. రాజకీయం కోసమే కావాలని ఈ అవిశ్వాస తీర్మానం పెట్టారనే ప్రచారం సాగుతోంది. ఏది ఏమైనా ఈసారి అధికార పార్టీనా.. కాంగ్రెస్ పార్టీలో ఎవరు పైచేయి సాధిస్తారోననే చర్చలు సాగుతున్నాయి.

కలెక్టర్‌ను కలిసిన టీఎన్జీవోస్ సభ్యులు



కలెక్టర్‌కు పుష్పగుచ్ఛాలు అందజేస్తున్న నాయకులు

కైలాస్‌నగర్: జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన రాహుల్ రాజ్‌ను గురువారం టీఎన్జీవోస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.అశోక్, ఏ.నవీన్‌కుమార్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు. పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపి స్వాగతం పలికారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషిచేస్తానని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. అడిషనల్ కలెక్టర్ రిజ్వాన్ భాషాషేక్, ట్రెయినీ కలెక్టర్ శ్రీజ, టీఎన్జీవోస్ జిల్లా కమిటీ సభ్యులు తిర్మల్‌రెడ్డి, గోపి, ఓంప్రసాద్, నారాయణ, రాజేశ్వర్, చంద్రశేఖర్ అదిలాబాద్ యూనిట్ అధ్యక్షులు మహేందర్, దత్తు, వసతి గృహ అధికారుల అధ్యక్షులు జె.నర్సింలు, నయీం, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలి



పోటీలను ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ అనిల్ జాదవ్

నేరడిగొండ: గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేలా కబడ్డీ పోటీలు నిర్వహించడం అభినందనీయమని జెడ్పీటీసీ అనిల్ జాదవ్ అన్నారు. మండలంలోని శంకరపూర్ యువకులు రోల్‌మామడ గ్రామం గురుసాహెబ్ మందిరం వద్ద నిర్వహిస్తున్న కబడ్డీ టోర్నమెంట్ పోటీలను గురువారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇలాంటి క్రీడలు గ్రామీణ ప్రాంతంలోని క్రీడాకారులను వెలికితీసేందుకు ఎంతో దోహదపడతాయని అన్నారు. యువకులు వీటిని సద్వినియోగం చేసుకుని రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కిష్టాపూర్ సర్పంచ్ గీత, కరణ్, ఉపసర్పంచ్ మదన్, కై లాష్, చందర్‌సింగ్, ప్రతాప్‌నాయక్, కారొబారి లక్ష్మణ్ నాయక్, భీషన్, రమేశ్, నిర్వాహకులు పాల్గొన్నారు.

ఆశల సమస్యలు పరిష్కరించాలని నిరసన



నిరసన చేపడుతున్న ఆశ కార్యకర్తలు

ఆదిలాబాద్‌టౌన్: తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆశ కార్యకర్తలు జిల్లా కేంద్రంలోని ఖుర్షిద్‌నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ ఎదుట గురువారం నిరసన చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆశలు మాట్లాడుతున్న రానున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశ కార్యకర్తల సమస్యలను చర్చించి వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. కరోనా సమయంలో ముందుండి సేవలు అందించిన వారిని పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. గౌరవ వేతనం కాకుండా ఫిక్స్ డ్ వేతనం చెల్లించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు, సీఐటీయూ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరాల పరిశీలన



బోథ్: పరిశీలిస్తున్న ఎంపీపీ, డీపీవో

బోథ్: మండలంలోని కంటి వెలుగు శిబిరాలను ఎంపీపీ తుల శ్రీనివాస్, డీపీవో శ్రీనివాస్ గురువారం పరిశీలించారు. ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలను ప్రభుత్వం ఇస్తోందని పేర్కొన్నారు. ఎంపీడీవో లక్ష్మణ్, వైద్య సిబ్బంది, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఇచ్చోడలో..

ఇచ్చోడ: మండలంలోని ముఖరా(బి)లో వారం రోజుల నుంచి కంటి వైద్య శిబిరం కొనసాగుతోంది. ప్రతిరోజు 200ల మందికి పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న వారికి అద్దాలను అందిస్తున్నట్లు నిర్వాహకుడు గౌతం తెలిపారు. ఈ శిబిరంలో వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి చేసిందేమి లేదు

- ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి క్రాంతికుమార్



మాట్లాడుతున్న క్రాంతికుమార్

ఆదిలాబాద్: ఎమ్మెల్యే జోగు రామన్న ఆదిలాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి చేసిందేమి లేదని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి గటిక క్రాంతి కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని బీజేపీ రాష్ట్ర నాయకురాలు చిట్యాల సుహాసిని రెడ్డి క్యాంపు కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే హయాంలో ఆదిలాబాద్ నియోజకవర్గానికి తీరని అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. మరోవైపు బీఆర్‌ఎస్ నాయకులు చిట్యాల సుహాసిని రెడ్డిపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. కనీస రాజకీయ పరిజ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారన్నారు. సుహాసిని రెడ్డి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గా పని చేసిన కాలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని వెల్లడించారు. బీఆర్‌ఎస్ నాయకులు అనవసరంగా విమర్శలు చేస్తున్నారని, ఎమ్మెల్యే జోగు రామన్న సొంత గ్రామంలో ఎంపీటీసీగా బీజేపీ నాయకుడు గెలిచారనే విషయాన్ని మర్చిపోకూడదన్నారు. నాయకులు సంతోష్ కొత్తపెల్లి, మోహన్ అగర్వాల్, సతీష్ రెడ్డి, లంకా శ్రీనివాస్, అశాంత్, శివకిరణ్ రెడ్డి, ఆనంద్ పాల్గొన్నారు.

బదిలీలు పారదర్శకంగా చేపట్టాలి



డీఈవోకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఆదిలాబాద్‌టౌన్: ఉపాధ్యాయ బదిలీలను పారదర్శకంగా చేపట్టాలని టీపీయూఎస్ నాయకులు కోరారు. గురువారం డీఈవో ప్రణీతకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు సునీల్ చౌహాన్ మాట్లాడుతూ 2015, 2018లో జరిగిన బదిలీల్లో స్పౌజ్ పాయింట్లు వినియోగించుకుని మళ్లీ ప్రస్తుతం జరిగే బదిలీల్లో ఎవరైన స్పౌజ్ పాయింట్ వినియోగించుకునే అవకాశం ఉందని తెలిపారు. అలాంటి అక్రమాలకు తావు లేకుండా చూడాలని పేర్కొన్నారు. బదిలీల్లో ప్రిపిరెన్షియల్ కేటగిరిలో 70 శాతం తగ్గకుండా వైకల్యం గల వారికి అవకాశం కల్పించారని, స్క్రూటినీ చేసే సమయంలో నిబంధనలకు అనుగుణంగా ఉన్నవాటినే అనుమతించాలన్నారు. సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గోపాలకృష్ణ, ఆదిలాబాద్ మండల ప్రధాన కార్యదర్శి అనిల్ తదితరులు ఉన్నారు.

భక్తులకు ఇబ్బంది లేకుండా చూడాలి



ఏర్పాట్లను పరిశీలిస్తున్న సీఐ రఘుపతి

తాంసి: రాములగుట్ట జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని ఆదిలాబాద్ రూరల్ సీఐ రఘుపతి సూచించారు. మండలంలోని పాలోది శివారులో గుట్టపై ఉన్న శ్రీ సీతారాముల చంద్రుల ఆలయం వద్ద జాతర ఏర్పాట్లను ఎస్సై ధనశ్రీతో గురువారం కలిసి పరిశీలించారు. ఐదు రోజులు నిర్వహించే జాతరకు వచ్చే భక్తుల కోసం ఏర్పాట్లు చేయాలని ఆలయకమిటీ సభ్యులకు సూచించారు. అనంతరం గుట్టపై ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు సీఐని సన్మానించి ప్రసాదాన్ని అందజేశారు. సర్పంచ్ శంకర్, ఆలయకమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

ఆర్థికప్రణాళికలు రూపొందించాలి

బోథ్: వచ్చే ఆర్థిక సంఘం 2022–23 సంవత్సరానికి గాను పంచాయతీకి సంబంధించిన ఆర్థిక ప్రణాళికలు రూపొందించాలని డీపీవో శ్రీనివాస్ అన్నారు. బోథ్ పంచాయతీలో పాలకవర్గం, అయా శాఖల అధికారులతో గురువారం ఆయన సమావేశం నిర్వహించారు. ఆర్థిక ప్రణాళికలు ఎలా రూపొందించాలో వివరించారు. పంచాయతీలో పారిశుధ్య పనులు సక్రమంగా చేపట్టాలన్నారు. సర్పంచ్ సురేందర్, ఎంపీడీవో లక్ష్మణ్, ఎంపీవో జీవన్‌రెడ్డి, ఈఓ అంజయ్య పాల్గొన్నారు.

జీవో 3 అమలు చేయాలి

ఆదిలాబాద్‌టౌన్: గిరిజన ప్రాంత ఉద్యోగ, ఉపాధ్యాయులకు అన్యాయం జరగకుండా జీవో 3ను అమలు చేయాలని టీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గణేశ్ రాథోడ్ అన్నారు. గురువారం డీఈవో ప్రణీతను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బదిలీ, పదోన్నతుల్లో జీవో 3ను అమలు చేయాలని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ గిరిజన ప్రాంత ఉద్యోగులకు అన్యాయం జరగకుండా చూడాలని తెలిపారు.

బసవ భవన నిర్మాణానికి విరాళం

ఇచ్చోడ: మాజీ జెడ్పీటీసీ, వీరశైవలింగాయత్ లింగ బలిజ సమన్వయ సమితి రాష్ట్ర అధ్యక్షుడు అశోక్ గురువారం తన పుట్టిన రోజు సందర్భంగా జనగామ జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించనున్న మహాత్మ బసవేశ్వర్ భవన నిర్మాణానికి రూ. 2 లక్షల నగదు విరాళం ప్రకటించారు. అనంతరం నగదును అందజేశారు. రాష్ట్ర నాయకులు సంగప్ప, మల్లికార్జున బామినితో పాటు జిల్లా నాయకులు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

ఆదివాసీ పురోహిత్ ప్రధాన్ సమాజ్ నూతన కమిటీ



కమిటీని ఎన్నుకుంటున్న సమాజ్ పెద్దలు

ఇంద్రవెల్లి: ఆదివాసీ పురోహిత్ ప్రధాన్ సమాజ్ సంఘం మండల నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా గేడం ఉమేష్, అధ్యక్షుడిగా గేడం భరత్, ప్రధాన కార్యదర్శిగా తొడసం సాగర్, ప్రధాన కార్యదర్శిగా మడావి పృథ్వీరాజ్, సాంస్కృతిక కార్యదర్శిగా మెస్రం సాయి, సంయుక్త కార్యదర్శిగా సయం మురహరి, ఉపాధ్యక్షులుగా పెందోర్ పాండురంగ్, ఆత్రం హన్మంతరావ్, కనక రజినికాంత్, ఆర్క జైరాం, గేడం ముకిండ్, సంయుక్త కార్యదర్శులుగా ఉయిక రవీందర్, పెందోర్ గుణవంత్‌రావ్, చిక్రం లక్ష్మణ్, గేడం నరేశ్ ఎన్నికయ్యారు. సంఘం డివిజన్ గౌరవ అధ్యక్షుడు సోయం రాందాస్, అధ్యక్షుడు గేడం నిరంజన్, ఆదివాసీ సమాజ్ పెద్దలు గేడం జ్ఞానేశ్వర్, మడావి విశ్వనాథ్, కనక సంతోష్ ఉన్నారు.

మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న సభ్యులు

బోథ్: కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విశ్వకర్మల కోసం పీఎం విశ్వకర్మ కౌశల్ సమ్మాన్ పథకాన్ని ప్రవేశపెట్టడాన్ని విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. సంఘం మండల అధ్యక్షుడు శ్రీకర్, వీహెచ్‌పీ సభ్యుడు రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ ఆవిర్భావ వేడుకలు

బోథ్: మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధిహామీ 16వ ఆవిర్భావ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ తుల శ్రీనివాస్, డీపీవో శ్రీనివాస్‌లు కేక్ కట్ చేశారు. ఎంపీడీవో లక్ష్మణ్, ఎంపీవో జీవన్‌రెడ్డి, ఏపీవో జగ్దేరావ్, ఉపాధి సిబ్బంది ఉన్నారు.